క్లుప్తంగా

పాములవాకలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నేడు

కోటవురట్ల: పాములవాకలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడు తూ మధ్యాహ్నం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఇందులో భాగంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించనున్నట్టు తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

తిమ్మరాజుపేటలో నేడు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

మునగపాక : మండలంలోని తిమ్మరాజుపేటలో బుధవారం వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సచివాలయ ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అచ్చియ్యనాయుడు కోరారు.

శ్మశాన వాటికలో చేతిబోరు


శ్మశాన వాటికలో బోరుకోస్తున్న దృశ్యం

కోటవురట్ల : చినబొడ్డేపల్లి స్మశాన వాటికలో మంగళవారం చేతిబోరు కోశారు. సర్పంచ్ పైల శివరామ్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు శ్మశాన వాటికలో చేతిబోరు కావాలని ఎమ్మెల్యే బాబూరావును కోరగా బోరు వేయిస్తున్నట్టు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉందని, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సహకారం అందిస్తోందన్నారు.ఎన్నో ఏళ్లుగా శ్మశాన వాటికలో చేతిబోరు కావాలని ప్రజలు కోరినా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో సమస్యలు సత్వరమే పరిష్కారానికి నోచుకుంటున్నాయన్నారు.

చెట్లు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ


వెంకటాపురంలో కొబ్బరి మొక్క నాటుతున్న సుకుమారవర్మ

రాంబిల్లి : పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ అన్నారు. వెంకటాపురంలో మంగళవారం ఆయన కొబ్బరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంధనం పొదుపుపై బుర్రకథ


ఇంధనం పొదుపు పై నిర్వహిస్తున్న బుర్రకథ

పాయకరావుపేట : ఇంధనం పొదుపు చేసే విధానం పై ఏపిఈపి డిసిసి ఆధ్వర్యంలో అవగాహన బుర్రకథను నిర్వహించారు. ఈ నెల 14 నుండి 20 వరకు ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో గల ఆర్‌టీసీ బస్సు స్టాండ్‌లో బుర్ర కథ దళం బుర్రకథను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నింటా పొదుపే ముఖ్యం..

కోటవురట్ల: విద్యుత్ పొదుపుతో నిరంతరం వెలుగులు సాధ్యపడతాయంటూ కళాజాత కళాకారులు మనసుకు హత్తుకునేలా ప్రదర్శన చేశారు. స్థానిక మెయిన్‌రోడ్డులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇందన పొదుపు వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాజాత కార్మికులు ఆకట్టుకునేలా విద్యుత్ పొదుపు వల్ల కలిగే మేలును వివరించారు. ఏఈ మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ఆదాతో ఖర్చు తగ్గడమే కాకుండా రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలకు పూర్తి స్థాయిలో సరఫరాకు ఆటంకం ఉండదన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344
సాక్షి

అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం


పెనుగొల్లులో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి: అన్నివర్గాల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం దోసలపాడులో మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద గ్రామంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఆర్‌బీకేలు, హెల్త్ సెంటర్లు నాడునేడు పథకాలను అమలు చేసి అన్ని వర్గాల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని అడ్డంకులు కల్పించినా సరే ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాలను ఐదేళ్లపాటు నిరాటంకంగా కొనసాగించిన ఘనత జగనన్నదేనన్నారు. పేదలకు మేలు చేకూర్చే పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు విషం చిమ్ముతున్నాయన్నారు. కోర్టుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. ఒక్కరిపై వందమంది దాడి చేస్తున్నారని, అధికార యావతో పేదల కోసం చేస్తున్న సంక్షేమాన్ని కూడా అడ్డుకుంటున్న ప్రతిపక్షాలను ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల కుట్రలను గ్రామాల్లో తెలియజేయడం, మళ్లీ జగనన్నే సీఎంగా ఎందుకు చేసుకోవాలనే విషయాన్ని వివరించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో దాదాపు 18 నెలల నుంచి ప్రజల మధ్యే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు ఉంటున్నారన్నారు. పథకాలు ఏవిధంగా అమలు జరుగుతున్నాయి, లోటుపాట్లు ఏమైనా ఉన్నాయా? అనేది తెలుసుకోవడం కోసం గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇప్పుడు ప్రతిపక్షాల కుట్రలను తెలియజేయడం, ఈ పథకాలన్నీ నిరంతరం కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేయడం కోసం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు మమ్మల్ని నిలదీసేవారన్నారు. కానీ మేం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పక్కుర్తి రమణ,జేసీఎస్‌కన్వీనర్ వియ్యపు శ్రీను, పార్టీ నాయకులు కరణం ఈశ్వరరావు, బొల్లంబాబ్జి, జి.నాగ అప్పలరాజు, గండేపల్లి ప్రకాష్,కర్రిశ్రీను, చిన అబ్బాయి పాల్గొన్నారు.


సచివాలయం వద్ద ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ఎస్.రాయవరం: ఏపీకి జగన్ ఎందుకు అవసరమో సంక్షేమ పథకాలు తీసుకున్న వారందరికీ ముందే తెలుసని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పెనుగొల్లు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళవారం ఎమ్మెల్యే హాజరయ్యారు. గ్రామంలో సంక్షేమ , వివిధ అభివృద్ధి పథకాలు ద్వారా సుమారు రూ.24 కోట్లు కేటాయించిన వివరాలతో ముద్రించిన ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్థానిక నేతల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న పెనుగొల్లు, వమ్మవరం రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా నివేదిక సిద్ధం చేశామన్నారు. అతి త్వరలో నిధులు విడుదల కాగానే రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి , సర్పంచ్ ఉద్దండ నాగవెంకట శ్రీదేవి, ఎంపీడీవో రామచంద్రమూర్తి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ దోసపాత్రుని హంజి, జేసీఎస్ మండల కన్వీనర్ సందీప్, వైఎస్సార్ సీపీ నాయకులు ఉద్దండం సూర్యనారాయణ, భీమరాజు అప్పలకొండ, అద్దేపల్లి నూకునాయుడు, తూము బుచ్చిబాబు, అన్నందేవర బాబ్జి పాల్గొన్నారు.

ఘనంగా మార్గశిర మాసోత్సవాలు


నూతన వస్త్రాలంకరణలో గోదాదేవి అమ్మవారు

నక్కపల్లి : ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం కొండపై కొలువు తీరిన స్వామివారికి పంచామృతాభిషేకం నిత్యార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు , క్షేత్రపాలకుడు వేణు గోపాలస్వామికి నిత్యపూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక తిరుమంజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలంకరణలు నిర్వహించారు. ధనుర్మాస వ్రత దీక్షలో బాగంగా ఆలయ అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాద ఆచార్యులు పీసపాటి వెంకటే శేషాచార్యులు బాగవతం గోపాలాచార్యులు, నల్లాని చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రసాద నివేదనలు తిరుప్పళ్లియెచ్చి తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు.అనంతరం స్వామివారి అమ్మవారి సన్నిదిలోనుతిరుప్పావైలోని అళిమలైకణ్ణాన్నునీ కైకర వేశ్ నాలుగోపాశురాన్ని విన్నపం చేసి నీరాజన మంత్రపుష్పాలు తీర్థగోష్ఠి భక్తులకు ప్రసాద వినియోగం నిర్వహించారు.

అభివృద్ధి పనులకు పరిశ్రమల సహకారం


వెంకటాపురంలో చెక్‌డ్యాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : గ్రామాల్లో అభివృద్ధి పనులకు సీఎస్ఆర్ కింద పరిశ్రమలు సహకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. రాజుకోడూరు, వెంకటాపురంలో మంగళవారం ఆయన పర్యటించి ఏషియన్ పేయింట్స్ కంపెనీ నిధులతో చేపట్టిన చెక్‌డ్యాం, పూడిక తీత చేసి అభివృద్ధి చేసిన చెరువును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సెజ్‌లో మిగతా కంపెనీలు అభివృద్ధి పనులకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జి. శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, సర్పంచ్ తాతబ్బాయి, ఎంపీటీసీ అమ్మాజీ పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువతో మహిళల ఆర్థిక అభివృద్ధి


మాట్లాడుతున్న మండల పశు వైద్యాధికారి ప్రదీప్‌కుమార్

మునగపాక : జగనన్న పాలవెల్లువ ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందుతారని మండల పశువైద్యాధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పశువుల కొనుగోలుపై దృష్టి సారించాలన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం అమూల్ పాడిరైతులు అలాగే వీఓఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమూల్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు అలాగే బోనస్‌లు అందజేస్తామన్నారు. మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వెలుగు ఏపీఎం కొండమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అన్నపూర్ణ, కోశాధికారి మేనక, ఏపీఎం శ్రీనివాసరావు, అమూల్ సూపర్‌వైజర్లు సాయికిరణ్, ప్రత్యూషతో పాటు సీసీలు, సీఏలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ప్లంబింగ్‌పై శిక్షణ


ప్లంబింగ్‌పై అవగాహన కల్పిస్తున్న రవికుమార్

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిరుద్యోగులకు ప్లంబింగ్‌పై రెండు రోజుల శిక్షణను ప్రారంభించారు. వాటర్ మేనేజ్‌మెంట్,ప్లంబింగ్ సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి రోజు సెషన్‌లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.రవికుమార్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. నిరుద్యోగులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ పొందిన వారికి ధృవీకరణ పత్రం అందజేస్తామని కళాశాల కరస్పాండెంట్ ధర్మిరెడ్డి ప్రసాద్ తెలిపారు.

చెరువుల అభివృద్ధికి పరిశ్రమ సహకారం అభినందనీయం


జంగులూరులో అభివృద్ధి చేసిన చెరువు పనులను ప్రారంభిస్తున ఎమ్మెల్యే కన్నబాబు


అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలో చెరువుల అభివృద్ధికి ఏసియన్ పెయింట్స్ యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. గొర్లె ధర్మవంలో ఉన్న నాగిరెడ్డి వారి చెరువు అభివృద్ధికి రూ.5.20 లక్షలు, జంగులూరులో చెరువు అభివృద్ధికి రూ.16.50 లక్షలు ఏసియన్ పెయింట్స్ సంస్థ మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో ఆయా చెరువుల్లో చేసిన అభివృద్ధి పనుల్ని ఎమ్మెల్యే కన్నబాబురాజు మంగళవారం ప్రారంభించారు. ఈ పనుల ప్రారంభోత్సవంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ సుకుమార వర్మ, జెడ్పీటీసీ లాలం రాంబాబు, దేశంశెట్టి శంకర్‌రావు, కోన బుజ్జి, వెంకునాయుడు, రాజాన విజయ్, లాలం శ్రీను, బలిరెడ్డి శ్రీను, జువ్వాల నాయుడు పాల్గొన్నారు.

జోరందుకున్న వరి కోతలు


మునగపాకలో వరికోతలు చేస్తున్న దృశ్యం

మునగపాక: మండలంలోని పలు గ్రామాల్లో వరికోతలు చురుగ్గా సాగుతున్నాయి. వాతావరణం అనుకూలించడంతో రైతులు వరిపంటను సంరక్షించే పనిలో బిజీగా ఉన్నారు. ఇటీవల సంభవించిన తుపానుకు దెబ్బతిన్న వరిని రైతులు కాపాడుకునే పనిలో ఉన్నారు. కోత దశకు చేరుకున్న వరిని కూలీల సాయంతో పంటను కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. కాగా మండల వ్యాప్తంగా 322 హెక్టార్ల మేర తుపాను నష్టం సంభవించినట్లు గుర్తించామని వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి తెలిపారు. హెక్టారుకు రూ.17వేలవంతున రైతులకు పరిహారం అందుతుందన్నారు. సచివాలయాల పరిధిలో బాధిత రైతుల జాబితాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరి చేస్తామన్నారు.

హోరాహోరీగా ఆటల పోటీలు


వాలీబాల్ పోటీలో తలపడుతున్న జట్లు

పాయకరావుపేట : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలో ఆటలు పోటీలు హోరాహోరీగా జరుగుతున్నవి. ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 3 రోజుల పాటు 20 జట్టులు వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి నుంచి ప్రారంభమైన ఈ పోటీల్లో నియోజకవర్గంలో గల 20 టీమ్‌లు చురుగ్గా పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి జన్మదినం నాడు పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు పంపిణీ జరుగుతుందని ఏఎంసీ వైస్ ఛైర్మన్ గూటూరు శ్రీనివాసరావు తెలిపారు.

అగ్రహారంలో భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ జాతర


అమ్మవారి ఘటాలను ఊరేగేస్తున్న మహిళలు

యలమంచిలి : మున్సిపాలిటీ పరిధి అగ్రహారంలో దుర్గమ్మ జాతర మంగళవారం వైభవంగా జరిగింది. సాయంత్రం జాతరలో భాగంగా మహిళలు ఘటాల ఊరేగింపు నిర్వహించారు. పిండి వంటలను అమ్మవారి నైవేద్యంగా పెట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల బంతిపూలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఆలయం వద్ద ఉన్న వేప చెట్టుకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద భాణాసంచా కాల్చారు. గ్రామంలో విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

24న పేదలకు రగ్గుల పంపిణీ

అనకాపల్లి : మండలంలో చిన్నిబాబుకాలనీ తిలక్‌మార్గ్ వద్ద ఈనెల 24న గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఉచితంగా రగ్గులు పంపిణీ చేస్తున్నట్టు క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రజల వద్దకే పాలన సీఎం లక్ష్యం


సంక్షేమం, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న లంక సూరిబాబు, దగ్గుపల్లి సాయిబాబా

పాయకరావుపేట : ప్రజల వద్దకే పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి ధ్యేయమని, అందుకే గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేశారని జెడ్పీటీసీ లంక సూరిబాబు అన్నారు. పట్టణంలో గల 4 వ గ్రామ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. అనే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజల వద్దకే పాలన లక్ష్యంతో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాలు అన్ని కూడా మహిళల పేరునే అందించి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకే నగదు జమ చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు యథా ప్రకారం కొనసాగాలంటే మరలా జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో గల లబ్ధిదారులకు విడుదలైన రూ.28 కోట్లు వివరాలతో డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డా శ్రీదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సీతారత్నం, గ్రామ పంచాయతీ సభ్యులు గోవిందు, పిరాధి రాజు, ముక్కుడుపల్లి దాసు, సతీష్, జగతా శ్రీను, సన్యాసిరావు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలనే...


పీకేపల్లిలో సంక్షేమ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు

కోటవురట్ల : ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లి విరియాలంటే ఏపీకి జగనే సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు అన్నారు. పి.కె.పల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత సంక్షేమ లబ్ధిని వివరించే ఫ్లెక్సీ, మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్ల కలిగిన సంక్షేమం, లబ్ధిని వివరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించడం ద్వారా వివిధ రకాలుగా నిలదొక్కుకునేందుకు ఆసరా కల్పించారన్నారు. ఓ కుటుంబం, గ్రామం అభివృద్ధి చెందినపుడే రాష్ట్రం కూడా అభివృద్ధి చెందినట్టు అన్నారు. గ్రామం విడిచి వెళ్లకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమం అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలగడ బెన్నమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీరామ్మూర్తి, మాజీ సర్పంచ్ రొంగల ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకవరపు బాబులు, తాతబ్బాయి పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో సమస్యల పరిష్కారానికి ఆదేశం


కొరుప్రోలు జగనన్న కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం: జగనన్న కాలనీల్లో సమస్యలు సత్వరమే పరిష్కరించాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అధికారులను ఆదేశించార. కొరుప్రోలు గ్రామంలో జగనన్న కాలనీ నివాసులు కొన్ని నివాసాలకు తాగునీరు, విద్యుత్ సదుపాయాలు లేవని ఎమ్మెల్యేకు విన్న వించగా ఆయన అధికారులను పిలిపించి మంగళవారం ఎమ్మెల్యే జగనన్న కాలనీని సందర్శించారు. ఇళ్ల నిర్మాణాలు చేసుకున్న వారికి ముందుగా తాగునీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని ముందుగానే నిధులు విడుదల చేస్తే ఇంతవరకు ఎందుకు జాప్యం చేశారని మండిపడ్డారు. వారం రోజులు వ్యవధిలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ , గృహ నిర్మాణశాఖ ఏఈలకు ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్, గృహ నిర్మాణశాఖ ఏఈ ప్రసాద్, విద్యుత్ శాఖ గోపి,ఎంపీడీవో రామచంద్రమూర్తి, వైఎస్సార్‌సీపి నాయకులు నూకునాయుడు, మాజీ జెడ్పీటీసీ నీలేంద్రరావు, పోలినాటి అప్పారావు, రాజు, శివ పాయకరావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు


జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల ఏర్పాట్లు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


పెదపాటి అమ్మాజీ, ఎస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్

మునగపాక : మునగపాకలో ఈ నెల 21న సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సచివాలయ కన్వీనర్, ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించి నందీశ్వర తులసీ కళావేదిక ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం పార్టీ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ 21న సాయంత్రం 5 గంటలకు వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ నేతృత్వంలో 500 మంది నిరుపేదలకు చీరల పంపిణీతో పాటు జన్మదిన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజాన బుజ్జిబాబు, పార్టీ నేతలు పెంటకోట శ్రీనివాసరావు(నెట్), బుద్ధ వెంకట్, గణేష్, వేణు, దిమ్మల శివ పాల్గొన్నారు.

సీఎం జన్మదినం సందర్భంగా అన్నసమారాధన

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ (మాల) కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ తెలిపారు. జన్మదినంకు ముందుగానే బుధవారం అన్నధాన కార్యక్రమాన్ని పట్టణంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం 4 మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం


అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో డస్ట్ బిన్‌లను అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు రాకుండా చూసుకోవచ్చని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు.అచ్యుతాపురం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రతి ఇంటికీ తడి చెత్త,పొడి చెత్త వేసేందుకు అవసరమైన డస్ట్ బిన్‌లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ సుకుమారవర్మ, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కోఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు, కోన లచ్చన్నాయుడు, వెంకునాయుడు, బలిరెడ్డి శ్రీనివాసరావు, జువ్వాల నాయుడు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

కశింకోట: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమ్మె నేపథ్యంలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించినట్టు ఐసీడీఎస్ సీడీపీఓ పి. ప్రభావతి తెలిపారు. మండలంలో 69 అంగన్‌వాడీ కేంద్రాలుండగా వాటిలో 65 కేంద్రాలను తెరిపించినట్లు తెలిపారు. తాళ్లపాలెం, కశింకోట కేంద్రాల్లో మంగళవారం ఐదుగురు పిల్లలు హాజరయ్యారన్నారు. కేంద్రాలకు జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఉత్తర్వుల మేరకు సచివాలయ సిబ్బందిని ఇన్‌ఛార్జిలుగా నియమించారన్నారు. గ్రామ వలంటీర్లకు నిర్వహణ అప్పగించారన్నారు. కేంద్రాల్లో బుధ వారం నుంచి ఆహారం అందిస్తామన్నారు. పాఠశాలలు ఉన్నచోట మధ్యాహ్న భోజన కార్మికులు భోజనం తయారు చేసి కేంద్రాలకు అందించనున్నారన్నారు.

CHANGE OF NAME
I, JAMMALAMADAKA KUMARI DURGA MAHALAKSHMI D/o. JAMMALAMADAKA VEERA VENKATA SATYANARAYANA MURTHY, Residing at D.No.13-112, Sheelanagar, Backside Brundavanam, Payakaraopeta, Anakapalli - 531126 (AP), Have changed My name From J KUMARIDURGAMAHALAKSHMI (Old Name) to JAMMALAMADAKA KUMARI DURGA MAHALAKSHMI (New Name). Hence after all my documents and correspondence will continue with my New Name JAMMALAMADAKA KUMARI DURGA MAHALAKSHMI for all Purposes.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్:
9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com